


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 05 అక్టోబర్ 2025 పేజీలు 03


## 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల

### నిర్వహణలో భాగంగా సహాయక కేంద్రం ఏర్పాటు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,అక్టోబర్4,సూర్య మేజర్ న్యూస్** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ - 2025 ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికల సంబంధించి సమాచారం, ఫిర్యాదులు, ఇతర దరఖాస్తుల కొరకు హెల్ప్ లైన్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని, 24×7 సహాయక కేంద్రం సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి సహాయక కేంద్రం నంబర్‌లో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.

### కొమురం భీమ్ వర్ధంతి వేడుకలకు

## పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని కెరమెరి మండలం జోడేఘాట్ లో ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న కొమురం భీమ్ వర్ధంతి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో కొమురం భీమ్ వర్ధంతి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొమురం భీమ్ వర్ధంతి వేడుకలలో త్రాగునీరు, రవాణా, భోజన వసతి, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్యం కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, ఆర్.టీ.సి. అధికారులు వర్ధంతి వేడుకలకు వచ్చే ప్రజల కొరకు బస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా సురక్షిత నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, ప్రజలకు వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

## వృద్ధులకు బియ్యం

### పంపిణీ చే సిన పోలీసులు

**భీమిని, అక్టోబర్4,సూర్య మేజర్ న్యూస్:** ఎస్ ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యం లో సిబంది మండలం లోని చెన్నాపూర్ గ్రామంలో శనివారం వృద్ధు లకు బియ్యం పంపిణీ చేశారు, వర్షాల కారణంగా ఎటు పనికి పోలేక పోతున్న వారిని గుర్తించి సహాయం



అందించారు, కూలి పని చేసుకునే వృద్ధులకు, నిరుపేద ప్రజలకు 75 కి లోల బియ్యం ఒక్కొక్కరికి 15 కిలోల బియ్యం పంపిణీ చేశారు, సామాజిక సేవా భావంతో పోలీసు, ప్రజలకు పోలీసులకు మధ్య అవినా భావ సంబంధాలు పెంపొందించే ప్రయత్నంలో భాగంగా..పోలీసులు గతంలో సైతం పలు సేవ కార్యక్ర మాలు చేపట్టారు.

## పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్ :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/కళాశాల (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ)లో, బజార్ ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను డి.సి.పి. ఎ.భాస్కర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూ.చ. తప్పకుండా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 16 జెడ్ పి టి సి, 129 ఎం పి టి సి స్థానాలకు 2 విడతలలో, 306 సర్పంచ్, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు మండల తహసిల్దార్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఓట్లు లెక్కింపు ప్రక్రియ పూర్తి అయి ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఈ నెల 7వ తేదీన

## విద్యాసంస్థలకు సెలవు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** కొమురం భీం 85వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు (పాఠశాలలు, కళాశాలలు) సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కెరమెరి మండలం జోడేఘాట్ ప్రాంతంలో కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 7వ తేదీన ప్రకటించిన సెలవుకు బదులుగా నవంబర్ 8వ తేదీ రెండవ శనివారం రోజున పని దినముగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



### గ్రామ పంచాయతీ,ఎంపిటీసీ, జెడ్పీటీసీ

### ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున

## ప్రజావాణి రద్దు

**ఆదిలాబాద్,అక్టోబర్04,సూర్య మేజర్ న్యూస్ :** రానున్న 2వ ఆర్డినరీ గ్రామ పంచాయతీ ఎన్నికలు – 2025, ఉప సర్పంచ్, ఎంపిటీసీ, జెడ్పీటీసీ, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి (Model Code of Conduct) అమలులో ఉందనీ ఈ నేపథ్యంలో, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయబడిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వచ్చే సోమవారం ప్రజావాణి ఉండదని, ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కు రాకూడదని కోరారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం 05 అక్టోబర్ 2025

# కొమురం భీమ్ వర్ధంతి వేడుకలకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

మొదటి పేజీ తరువాయి...

వర్ధంతి కార్యక్రమంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, కార్యక్రమానికి వచ్చే ప్రజలకు భోజన వసతి కల్పించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. రవాణాలు ఇబ్బందులు కలవకుండా రహదారి మరమ్మత్తులు చేపట్టాలని,



పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమానికి బందోబస్తు కల్పించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, ఇంజనీరింగ్ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్ ప్రతినిధి,అక్టోబర్ 4, సూర్య మేజర్ న్యూస్ :



2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు (ఎం పి టి సి, జెడ్ పి టి సి) నేపథ్యంలో ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రజావాణి నిర్వహించు సమాచారాన్ని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## బతుకమ్మ నిమజ్జనంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్,అక్టోబర్04,సూర్య మేజర్ న్యూస్

తాంసి మండలం సుంకిడి గ్రామంలో శనివారం బతుకమ్మ సంబరాలులో



భాగంగా బతుకమ్మ నిమజ్జనంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్.

## కాంగ్రెస్ పార్టీలో బిజెపి నాయకుల చేరిక

ముధోల్,04అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్

మండలంలోని అష్ట గ్రామానికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ భోస్లే నారాయణ రావు పటేల్ ఆధ్వర్యంలో అష్ట గ్రామానికి చెందిన బీజేపీ యువ నాయకులు మురళి,సురుగుల శ్రీనివాస్,సతీష్,ప్రణయ్, ముత్యంతోపాటు 50 కార్యకర్తలను పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కార్యకర్తలు పార్టీలోకి చేరుతున్నారని పేర్కొన్నారు. గత ఎమ్మెల్యే హయాంలో భోస్లే నారాయణరావు పటేల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మురళి అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.ఈకార్యక్రమంలో ముధోల్, కుబీర్ మండలాల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, బషిరుద్దీన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే,ముత్యం రెడ్డి, యువ నాయకులు రావుల శ్రీనివాస్, బంక బాబు, రవికుమార్, శివాజీ, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రంలో ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు

నిర్మల్ అక్టోబర్ 4, సూర్య మేజర్ న్యూస్.

హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని వనవాసి కళ్యాణ పరిషత్ తెలంగాణ ప్రాంత కార్యదర్శి వెంకటేశ్వర్ రావు దేశ్ పాండే పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా బంగల్ పేట్ కాలనీలోని స్థానిక కమ్యూనిటీ హాల్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్త వెంకటేశ్వర్ రావు దేశ్ పాండే ( వనవాసి కళ్యాణ పరిషత్ తెలంగాణ ప్రాంత కార్యదర్శి) ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సామరస్యత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ






చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కొర్తికంటి లింగన్న మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా ఆర్ ఎస్ ఎస్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో నగర కార్యవాహ్ కిన్నెర్ల రవి,మైసర్ల రమణ,సాధం అరవింద్, పి. కృష్ణ, విలాస్, మంద పవన్, సుదర్శన్ చారి, శ్రీను, పబ్బోజు శ్రీనివాస్ చారి సాయి, మురళి,తాడిచెట్ల వంశీకృష్ణ తాడిచెట్ల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## సోయా కొనుగోలు కేంద్రాన్ని వారంలోపు ప్రారంభించాలి

ముధోల్:అక్టోబర్04,సూర్య మేజర్ న్యూస్

సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం వారం రోజుల్లోపు ఏర్పాటు చేయాలని ముధోల్ మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ముధోల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మద్దతు ధర రూ 5300 ప్రకటించిందని కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే రైతులు దళారులకు విక్రయించకుండా లబ్ది చేకురుతుందన్నారు. కొనుగోలు కేంద్రాన్ని ఆలస్యం చేస్తే ప్రైవేటు వ్యక్తులకు పంటలను అమ్ముకొని నష్టపోతారని అన్నారు. ఇటీవల కురిసిన



భారీ వర్షాలకు సోయా పంట తీవ్రంగా నష్టం వాటిల్లిందని, దీంతో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## నిబంధనల ప్రకారం ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలను నిబంధనలకు లోబడి నిర్వహించాలని, జిల్లాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల/కళాశాలలో ఎం పి టి సి, జెడ్ పి టి సి ఎన్నికల కౌంటింగ్ కొరకు ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ గదులను ఎస్. పి. కాంతిలాల్ సుభాష్ పాటిల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ నుండి ఎంపి టి సి, జెడ్ పి టి సి స్థానాల ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని, ఎం పి టి సి, జెడ్ పి టి సి ఎన్నికలను జిల్లాలో 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు ఉన్నందున కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ గదులలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ ను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, తహసిల్దార్ రియాజ్ అలీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, జిల్లా



పరిషత్ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురి నిందితుల అరెస్ట్

### -చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

### - దేవాపూర్ ఎస్సై గంగారాం

కాసిపేట, అక్టోబర్ 4, సూర్య మేజర్ న్యూస్

కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న వైన్ షాప్ దగ్గర జరిగిన గొడవలో ఏడుగురిని అరెస్టు చేసినట్లు దేవాపూర్ ఎస్సై గంగారాం తెలిపారు. ఈ నెల 3వ తేదీన అచ్యుత్ రావు గూడెంకి చెందిన గూడెం రామచందర్ వైన్ షాప్ దగ్గర ఉండగా దేవాపూర్ గ్రామానికి చెందిన బోర్లకుంట ప్రణయ్, జంగులు డబ్బుల విషయమై గొడవపడగా వారిని ఆపేందుకు ప్రయత్నించిన రామచందర్ పైకి బోర్లకుంట ప్రణయ్, రామటెంకి చంద్రయ్య, చునార్కర్ రాజేష్, కోమటిచెను గ్రామానికి చెందిన జాడి కిరణ్, దుర్గం శేఖర్, బోర్లకుంట ప్రవీణ్, జాడి సాగర్ లు అతనిపై దాడి చేసి, బీరు బాటిల్ తో కొట్టి గాయపరిచి,చంపుతామని



బెదిరించారని తెలిపారు. రామచందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవాపూర్ ఎస్సై గంగారం కేసు నమోదు చేసి ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గతంలో నేర చరిత్ర కలిగిన బోర్లకుంట ప్రణయ్ పై రౌడీషీట్ ఓపెన్ చేయబడుతుందని ఎస్ఐ తెలిపారు. ప్రజాశాంతికి భంగం కలిగించే వ్యక్తుల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని, చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గంగారాం ఈ సందర్భంగా హెచ్చరించారు.

## 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి రద్దు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాలసూర్య మేజర్ న్యూస్ :



2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు (ఎం పి టి సి, జెడ్ పి టి సి) నేపథ్యంలో ప్రతి సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రజావాణి నిర్వహించు సమాచారాన్ని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి

### - ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి

**శ్రీరాంపూర్ , సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిలోని ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ కార్యాటలయ సభ ప్రాంగణంలో




ఉద్యోగ విరమణ పొందిన సెక్యూరిటీ విభాగం జమ్మేదార్ వాసాల కనకయ్యను ఏరియా సెక్యూరిటీని ఆఫీసర్స్, పర్మినెంట్, ప్రైవేట్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి మాట్లాడుతూ, వృత్తిరీత్యా కనకయ్య క్రమశిక్షణతో విధులు నిర్వహించేవారని, సెక్యూరిటీ విభాగానికి ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.




ఆయనను ఆదర్శంగా తీసుకొని సెక్యూరిటీ ఉద్యోగులు క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, జూనియర్ ఇన్స్పెక్టర్ సిర్ర రాజయ్య, జమ్మేదార్లు సంజయ్ కుమార్ దాస్, శ్రీనివాస్, జె ఎన్ ఎమ్ రావు, ఫిట్ సెక్రటరీ ఆడెపు మల్లికార్జున్, సెక్యూరిటీ సిబ్బంది సంపత్, లక్ష్మీనారాయణ, అశోక్, సాంబయ్య, సత్తయ్య, చక్రధర్, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది నరేందర్, రాజగోపాల్, రాజేశం, అనిల్, కోటేశ్వరరావు, సెక్యూరిటీ సిబ్బంది, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు మామడ మండలంలోని
## సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు పవర్ కట్

**మామిడా మండల్ , సూర్య మేజర్ న్యూస్**

మామడ మండలంలోని పొన్కల్, మామడ, దిమ్మదుర్తి, చింతల్ చందా సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం




ఉంటుందని ఏఈ బాలయ్య తెలిపారు. చెట్ల కొమ్మల తొలగిస్తున్న కారణంగా ఉ.8గంటల నుంచి మ.2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన వెల్లడించారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## టి.డబ్ల్యూ.జె.ఎఫ్. జిల్లా అధ్యక్షునికి సన్మానం

**కాగజ్నగర్ , సూర్య మేజర్ న్యూస్**

కాగజ్నగర్ పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో గల పద్మశాలి కమ్యూనిటీ హాలులో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా (టిడబ్ల్యూజేఎఫ్) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షునిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ వడ్నాల వెంకన్నను శనివారం పద్మశాలి కుల పెద్దలు పూల బొకె, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిందం చంద్రయ్య, నల్ల కనకయ్య, గుల్లపల్లి ఆనంద్, రాపల్లి సదానందం, గుల్లపల్లి నాగేశ్వరరావు, గడుదాసు మల్లయ్య, దోమల సురవర్ధన్, కొంపెల్లి సుదర్శన్, నూతి సుదర్శన్, బంక శ్రీనివాస్, తేలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జేత్వాన్ బుద్ధ విహార్‌లో
## మాజీ స్పీకర్ బాలయోగి వర్ధంతి వేడుకలు

**వాంకిడి , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో శనివారం భారత లోక్‌సభ మాజీ స్పీకర్ బాలయోగి 23వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నపుడు 1998 నుండి 2002 వరకు లోక్‌సభ



స్పీకర్‌గా సేవలందించిన తొలి దళిత నాయకుడిగా బాలయోగి సేవలు చిరస్మరణీయమని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, మండల అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే తదితరులు బాలయోగి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు వినేశ్ ఉప్రే, ఆర్పిఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్యామ్ రావు, దొండుజీ దుర్గే, సిద్దార్థ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు దుర్గం దీపక్, కొయ్యల మహేష్, నాయకులు దుర్గం దిలాజీ, దుర్గం మనోజ్, దుర్గం స్వాగత్ తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**సిరికొండ , సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి కార్యకర్తల, నాయకుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ నాయకులు పెంటన్న, కదం సూర్యకాంత్, ఇక్బాల్, విజయ్‌కుమార్, రోహిదాస్, బియ్యల మల్లేష్, చందు, లతీఫ్ తదితరులు



హాజరయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సాధ్యమయ్యే అభ్యర్థులకు టికెట్లు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు ఏకతాటిపై పనిచేస్తే జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ స్థానాలను సులభంగా గెలుచుకోవచ్చని సూచించారు. పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి కార్యకర్త శ్రమించాలన్నారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ విజయపతాక ఎగురవేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో గులాబీ జెండా సిరికొండ మండలంపై ఎగురవేయాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. మరో రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను మరచిపోయి అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని, బీఆర్ఎస్ కార్యకర్తలు దీనిని ప్రచార ఆయుధంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిరికొండ, సుంకిడి, సోంపల్లి, పోచంపల్లి, కన్నాపూర్, రాయగూడ, లచ్చిపూర్, వాయిపేట్, తుమ్మలపాడ్, కొండాపూర్, రాంపూర్, నేరడిగొండ, నారాయణపూర్, సత్మోరి, చెమ్మన్ గుడి, రాంనగర్, ధర్మసాగర్ గ్రామాల పార్టీ నాయకులు, చందు ఎక్బల్, రోవీదాష్, సూర్యకాంతం, రంజాన్ లక్ష్మణ్, మల్లారెడ్డి, మల్లేష్, వివిధ గ్రామాల కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్టోబర్ 6న జన్నారంలో ఉచిత కంటి శిబిరం

**జన్నారం ,సూర్య మేజర్ న్యూస్**

జన్నారం మండల కేంద్రంలో గల జ్యోతి గార్డెన్స్ పెట్రోల్ బంక్ పక్కన ఈనెల 6న మండల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం జరుగుతుందని మండల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గోపి సత్యనారాయణ, దుర్గం రాజలింగం లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రైవేటు ఆరోగ్య భీమా పాలసీదారులు, ఆరోగ్యశ్రీ ఉన్నవారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, రిటైర్డ్ పెన్షనర్స్, ఆరోగ్య భద్రత నగదు రహిత కాంట్రాక్ట్ ఆపరేషన్ చేసుకొనుటకు అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## శ్రీ ఆంజనేయ వడ్డెర సహకార సంఘం కమిటీ ఎన్నిక

**జన్నారం , సూర్య మేజర్ న్యూస్**

జన్నారం మండలం పొనకల్ శ్రీ ఆంజనేయ వడ్డెర సహకార సంఘం కార్యవర్గాన్ని సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుంట మహేష్, ఉపాధ్యక్షులుగా బొంతల రాజు, కార్యదర్శిగా ధారంగుల ఎల్లయ్య తో పాటు కార్యవర్గ సభ్యులుగా సౌదీ ఎల్లయ్య, బొంతల గోపి, సూర చిల్లులు, కుంట సారయ్య, కుంట శ్రీనివాస్, కుంట గోపి, రామచంద్రం, బూదయ్య, రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

### జన్నారం వడ్డెర గ్రామ కమిటీ ఎన్నిక

జన్నారం వడ్డెర గ్రామ కమిటీ ని సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బొంతల లక్ష్మణ్, గ్రామ కమిటీ అధ్యక్షులుగా బొంతల గంగరాజు, ఉపాధ్యక్షులుగా కోట ప్రకాష్, కార్యదర్శిగా బొంతల చంద్రమౌళి, కోశాధికారిగా బొంతల రాజు లను ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా కుంట ఎల్లయ్య, పల్లపు నరేష్, సూర వెంకటేష్, బొంతల గంగాధర్, కోటి జయరాజ్, కుంట రమేష్, కుమిరే రాంబాబు, బక్కయ్య తదితరులను ఎన్నుకున్నారు.

## తెలంగాణలో ప్రజలంతా బీజేపీ వైపు చూస్తున్నారు

### - కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది
### - స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం దిశగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలి
### - బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్

**ఉట్నూర్ / సూర్య మేజర్ న్యూస్**

మోదీ సర్కార్ తెలంగాణ లోని ప్రతి పల్లెకు నిధులు ఇచ్చి, ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి అండగా నిలిచాం కాబట్టే ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారనీ బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ పేర్కొన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శనివారం ఉట్నూర్ మండల శాఖ



ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రితేష్ రాథోడ్ బీజేపీ నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిజెపిని గెలిపించుకోవడానికి ప్రజలు ఉత్సాహం చూపిస్తున్నారనీ తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పట్ల వ్యతిరేకతతో ఉన్న ప్రజలు కమలానికి పట్టం కట్టబోతున్నారనే స్పష్టమైన సంకేతాలు అందుతున్నాయనీ ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం దిశగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని రితేష్ రాథోడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఉట్నూర్ మండల సమావేశం మండల అధ్యక్షుడు బింగి వెంకటేష్, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆరెల్లి రాజలింగం, సీనియర్ నాయకులు శ్రీరామ్ నాయుడు, జెడ్పిటిసి కన్వీనర్ సాడిగా రాజేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, మాజీ ఎంపిటిసి శ్రీపతి లింగ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కాల్వ రవి, సాల్గర్ రవీందర్, సీనియర్ నాయకులు కొమ్ము రామచందర్, ఉష్కముల దేవిదాస్, సంజీవ్ పటేల్, అర్జున్ సింగ్, మండల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉట్నూర్ నందు 48 మందిపై కేసు

### పథకం ప్రకారం గుడిసె స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నించిన నిందితులు, అందులో ఏడుగురు రిమాండ్-బాధితుని పై దాడి చేసి, గుడిసె కూల్చివేసి, సీసీటీవీ కెమెరాలను ధ్వంసం చేసిన నిందితులు-ఆపడానికి ఎత్నించిన పోలీసులపై దాడి కీ పాల్పడ్డ నిందితులు-ఉట్నూర్ సిఐ మడావి ప్రసాద్

**ఉట్నూరు , సూర్య మేజర్ న్యూస్**

తేది 03/10/2025 నాడు ఉట్నూర్ హనుమాన్ నగర్ చెందిన జాధవ్ మేఘనాథ్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు, బనోత్ జగన్, అనుచరులు అక్రమంగా తన ఇల్లు, కిరాణా షాప్‌ను దక్కించుకోవాలనే దురుఉద్దేశంతో కర్రలు, రాళ, గత్తెలతో దాడి చేశారు. ఈ సంఘటనలో వారి గుడిసెను ధ్వంసం చేయడంతో పాటు, సీసీటీవీ కెమెరాలను కూడా పాడుచేశారు. దాడిలో ఫిర్యాదు దారుని కుమార్తెకు గాయమైంది. సుమారు రూ.50,000 విలువైన నష్టం సంభవించినట్లు ఫిర్యాదుదారు పేర్కొన్నారు. నిందితులు బాధితుని స్థలంలో జెండా పాతడానికి ప్రయత్నించగా, బాధితుడు అడ్డుకోవడానికి ఎత్నించిన, బాధితుని పై బూతులు తిడుతూ, రాళ్లతో కొడుతూ దాడికి పాల్పడ్డారు అనే విషయాన్ని తెలిపారు. ఈ సంఘటనలో పోలీసులు పరిస్థితిని అదుపు చేయడానికి వెళ్లినప్పుడు, నిందితులు పోలీసులపై కూడా దాడి చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో బనోత్ జగన్, బానోత్ గణేష్, నునావత్ భీముడు, ఆడే విజయ్ కుమార్, పద్మావత్ యశ్వంతరావు, రాథోడ్ రవీందర్, పద్మావత్ ఓంకార్ 41 మంది పై వివిధ చట్టపరమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మిగిలిన నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. అందులో నుండి పైన పేర్కొన్న ఏడుగురిని ఈ రోజు రిమాండ్ చేశామని ఉట్నూర్ సిఐ మడావి ప్రసాద్ తెలియజేశారు.